www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం


తెలుగు దినపత్రిక

మంగళవారం 25 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 88 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## బిలినీయర్స్ అంతా ఒక్కచోట!

అసాధ్యం అనుకున్న చాలా విషయాలను ఏఐ సాధ్యం చేస్తోంది. టెక్ బిలియనీర్లు అందరూ ఒక్క చోటకు చేరిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఏఐ చేసిన ఈ అద్భుతంపై.. నెట్టింట్లో మీమ్స్, జోకులు వెల్లువెత్తుతున్నాయి. 1 ట్రిలియన్ స్క్వాడ్ పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలో.. ఎలాన్ మస్క్, మార్క్ జుకర్‌బర్గ్, సుందర్ పిచాయ్, జెన్సెన్ హువాంగ్, సామ్ ఆల్ట్‌మాన్, టిమ్ కుక్, జెఫ్ బెజోస్‌లు అందరూ ఒకేచోట ఉన్నారు. ఈ ఫోటోలు మస్క్ కొత్త గ్రోక్ అప్‌డేట్ ప్రకటనను తెలియజేయడానికే అని కొందరు చెబుతున్నారు. ఒక ఫొటోలో.. ఎలాన్ మస్క్ సహా చాలామంది దిగ్గజ వ్యాపారవేత్తలు కార్ పార్కింగ్ వద్ద సమావేశమైనట్లు కనిపిస్తున్నారు. మరో చిత్రంలో అందరూ కలిసి ఒక రూములో ఉన్నట్లు చూడవచ్చు. నిజజీవితంలో వీరంతా కలుసుకోవడం చాలా అరుదు



## రాగల 48 గంటల్లో బంగాళాఖాతంలో తుపాను

- హిందూ మహాసముద్రంలో ఒకేసారి క్రియాశీలకమైన మూడు వ్యవస్థలు
- తమిళనాడులోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- రాబోయే కొద్ది రోజుల పాటు కొనసాగనున్న భారీ వర్షాలు
- శనివారం నుంచి ఏపీ దక్షిణ కోస్తాపై ప్రభావం!




# ప్రభుత్వం సిద్ధంగా ఉంది

- పంచాయతీ ఎన్నికలు.. ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ
- పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపిన ప్రభుత్వం
- సర్పంచ్, వార్డు సభ్యుల గెజిట్‌లను ఎన్నికల సంఘానికి పంపించిన ప్రభుత్వం
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలను నిర్వహించాలని నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలియజేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘానికి వివరాలను సమర్పిస్తూ, ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని లేఖలో పేర్కొంది. జిల్లాల కలెక్టర్లు సమర్పించిన సర్పంచ్, వార్డు సభ్యుల గెజిట్‌లను ప్రభుత్వం ఎన్నికల సంఘానికి పంపింది. ప్రస్తుతమున్న రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల కేటాయించడం తో పాటు, లాటరీ పద్ధతిలో మహిళా - మిగతా3లో

# విద్యతోనే పేదల ఇంట్లో వెలుగులు

- కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల నెరవేరబోతుంది: సీఎం రేవంత్ రెడ్డి
- ఆడబిడ్డల ఆత్మగౌరవంతో బతికేలా ఉండాలి
- ప్రతి పేద తల్లి కళ్లల్లో ఆనందం చూడాలని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం
- మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం
- ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుంది
- కొడంగల్ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమలు సైతం ఏర్పాటు కాబోతున్నాయి
- త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రానన్నాయి
- రెండు, మూడు రోజుల్లో దానికి సంబంధించి నోటిఫికేషన్ వస్తుంది



కొడంగల్

విద్యతోనే పేదల ఇంట్లో వెలుగులు నిండుతాయన్నారు. అందుకే మీ బిడ్డలను ఉన్నత చదువులు చదివించడమే సీఎంగా తన ముందున్న టార్గెట్ అన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండూ కీలకమని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికి సన్నబియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రానన్నాయని రెండు, మూడు రోజుల్లో దానికి సంబంధించి నోటిఫికేషన్ వస్తుందన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను ఎన్నుకోవద్దని, అభివృద్ధి చేసే వారికి అండగా నిలవాలని సీఎం రేవంత్ ప్రజలను కోరారు. కొడంగల్ లోని ప్రతి ఎకరాకు కృష్ణానది నీరు అందిస్తామని త్వరలోనే రూ.ఐదువేల కోట్లతో ఎడ్యుకేషనల్ క్యాంపస్ నిర్మించి కొడంగల్‌ను ఎడ్యుకేషనల్ హాబ్ గా మార్చుతామని సీఎం రేవంత్ హామీ - మిగతా3లో



## బీసీలకు కాంగ్రెస్ చేస్తున్న ద్రోహాన్ని ఎండగడతాం

- తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలి
- రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలి

హైదరాబాద్

బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు - మిగతా3లో



## సీజేఐ ప్రమాణస్వీకారానికి రాహుల్‌గాంధీ రాకపోవడం సిగ్గుచేటు

- సీజేఐ ప్రమాణస్వీకారానికి ప్రభుత్వం నుంచి అందరు ప్రముఖులు హాజరయ్యారు
- కానీ ప్రతిపక్ష నుంచి రాహుల్‌గాంధీగానీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేగానీ

# అక్రమాలకు అడ్డుకట్ట

- ఇక నుంచి డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్..!
- ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వ్యవసాయ భూముల మాదిరిగా పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' (టైటిల్) ఇవ్వాలని యోచిస్తోంది
- ఈ వ్యవస్థలో 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని ప్రవేశపెట్టడం ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించాలని లక్ష్యంగా పెట్టుకుంది
- సర్వే నంబర్ బ్లాక్ విధానం ద్వారా లేఅవుట్ మోసాలను అడ్డుకోవాలని అధికారులు ప్రణాళికలు



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతిని అరికట్టేందుకు, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా.. ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వ్యవసాయ భూముల మాదిరిగా పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' (టైటిల్) ఇవ్వాలని యోచిస్తోంది. ఈ వ్యవస్థలో 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని ప్రవేశపెట్టడం ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే.. సర్వే నంబర్ బ్లాక్ విధానం ద్వారా లేఅవుట్ మోసాలను అడ్డుకోవాలని అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.రాష్ట్రంలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకత తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం - మిగతా3లో



## భారత్‌కు రష్యా బంపరాఫర్

- అమెరికా ఆంక్షలు..
- భారీ డిస్కౌంట్‌తో భారత్‌కు రష్యా చమురు
- నవంబర్ 21 నుంచి రష్యా సంస్థలపై అమెరికా ఆంక్షలు
- గత రెండేళ్లలో ఎన్నడూ లేనంత తగ్గింపుకు చమురు
- బ్యారెల్‌కు ఏడు డాలర్ల వరకు తగ్గింపు ధర

# కోట్లపేట

- కోకాపేటలో ఎకరం భూమి ధర రూ.137 కోట్లు
- నియోపొలిస్ ప్రాంతంలో అత్యధిక ధర పలికిన ఎకరం భూమి
- సర్వే నెంబర్ 17, 18లలో భూములను వేలం వేసిన హెచ్ఎండీఏ
- రెండు సర్వే నెంబర్లలో కలిపి సమకూరిన రూ.1,355 కోట్ల ఆదాయం




హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో భూముల ధరలు మరోసారి ఆకాశాన్నంటాయి. కోకాపేటలోని నియోపొలిస్ ప్రాంతంలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో రూ.137.25 కోట్లకు అమ్ముడుపోయింది. సర్వే నెంబర్ 17, 18లలోని భూములకు హెచ్ఎండీఏ అధికారులు వేలం నిర్వహించారు. సర్వే నెంబర్ 17లో 4.59 ఎకరాలు, సర్వే నెంబర్ 18లో 3.51 ఎకరాల భూమి ఉండగా, వేలంలో ఎకరం భూమి రూ.137 కోట్లకు పైగా - మిగతా3లో

# రాగల 48 గంటల్లో బంగాళాఖాతంలో తుపాను

హిందూ మహాసముద్రంలో ఒకేసారి మూడు కీలక వాతావరణ వ్యవస్థలు బలపడటంతో తమిళనాడుపై తుపాను గండం పొంచి ఉంది. రానున్న 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుపాను ఏర్పడే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (ఆర్ఎంసీ) హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన జారీ చేసింది. ఆర్ఎంసీ డైరెక్టర్ ఏ. ఆముద మీడియాకు వివరాలు వెల్లడించారు. హిందూ మహాసముద్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో మూడు ఆవర్తనాలు క్రియాశీలకంగా ఉన్నాయని తెలిపారు. అండమాన్ సముద్రంలో ఆదివారం ఏర్పడిన తీవ్ర వాయుగుండం పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ మలేషియా, మలక్కా జలసంధి సమీపంలో కేంద్రీకృతమై ఉందని చెప్పారు. ఇది రాబోయే 24 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా, ఆ తర్వాత 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని అంచనా వేశారు. మరోవైపు కన్యాకుమారి ప్రాంతంలో కొనసాగుతున్న అల్పపీడన ద్రోణి ప్రభావంతో రేపు (నవంబర్ 25) కన్యాకుమారి సముద్రం, నైరుతి శ్రీలంక జలాల్లో కొత్త అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయని తెలిపారు. అరేబియా సముద్రంలోని మూడో ఆవర్తనం కూడా స్థిరంగా ఉందని, ఈ మూడు వ్యవస్థలు ఒకదానిపై ఒకటి ప్రభావం చూపే అవకాశం ఉందని ఆమె వివరించారు. ఈశాన్య రుతుపవనాలు తీవ్రం కావడంతో గత 24 గంటలుగా తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే నాలుగు ప్రాంతాల్లో అతి భారీ వర్షపాతం, 15 ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది.



రాబోయే రోజుల్లో తెన్కాశి, తిరునల్వేలి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. నవంబర్ 29 వరకు కన్యాకుమారి, తూత్తుకుడి, తంజావూరు, తిరువారూర్, నాగపట్నం సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారిక సూచనలు పాటించాలని అధికారులు కోరారు. కాగా, కొన్ని ప్రైవేటు వాతావరణ సంస్థల అంచనాల ప్రకారం... తుపాను ప్రభావం ఏపీ దక్షిణ కోస్తాపై తీవ్ర స్థాయిలో ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ తుపాను ప్రభావం శనివారం నుంచి ఏపీ కోస్తా జిల్లాలపై ఉంటుందని అంచనా.

# సిద్ధూ వర్సెస్ డీకే.. మధ్యలో మరో నేత!

కన్నడనాట సీఎం సీటు కోసం సిగపట్లు కొనసాగుతున్నాయి. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య కుర్చీలాటకు ఇప్పుడప్పుడే ముగింపు ఉండేట్టు కనబడడం లేదు. అంతా హైకమాండ్ చూసుకుంటుందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కంటితుడుపు ప్రకటన చేశారు. కర్ణాటక కాంగ్రెస్‌లో అసలు సమస్యే లేదన్నట్టుగా ఆయన మాట్లాడారు. మీడియా అనవసరంగా లేని విషయాన్ని ప్రచారం చేస్తోందని నిష్టూరమాడారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేసులో తాను ఉన్నానంటూ మరో నాయకుడు తెరపైకి వచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం నవంబర్ 20 నాటికి రెండున్నరేళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మార్పు ప్రచారం ఊపందుకుంది. దీన్నే కొంత మంది 'నవంబర్ విప్లవం'గా వర్ణిస్తున్నారు. 2023లో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య అధికార మార్పిడి ఒప్పందం కుదిరిందని.. దాని ప్రకారం ఇద్దరూ చెరో రెండున్నరేళ్లు సీఎంగా ఉండేందుకు అంగీకరించినట్టు చాలా రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. నవంబర్ 20 నాటికి సిద్ధరామయ్య పదవీకాలం రెండున్నరేళ్లు పూర్తయినందున, ఆయన స్థానంలో డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేస్తారన్న ప్రచారం జోరందుకుంది. దీంతో కన్నడ రాజకీయాల్లో కొద్దిరోజులుగా హీట్ పెరిగింది.

**ముఖ్యమంత్రి రేసులో ఉన్నా**

సిద్ధరామయ్య, శివకుమార్ మధ్యలోకి తాజాగా హోంమంత్రి జి. పరమేశ్వర కూడా వచ్చారు. నాయకత్వ మార్పిడి అనివార్యమైతే తాను కూడా రేసులో ఉంటానని ప్రకటించారు. ముఖ్యమంత్రి మార్పిడిపై కాంగ్రెస్ హైకమాండ్ నుంచి ఎవరూ ఇప్పటివరకు మాట్లాడలేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ శాసనసభా పక్షంలోనూ దీనిపై చర్చించలేదని




వెల్లడిచారు. కాగా, పీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రి పదవి చేపట్టే అవకాశం కాంగ్రెస్ పార్టీలో ఉందని బెంగళూరులో మీడియా ప్రతినిధులతో అన్నారు. అయితే కొన్ని పరిస్థితుల్లో మాత్రమే దీనికి మినహాయింపు ఉందని ముక్తాయించారు. ముఖ్యమంత్రి రేసులో ఉన్నారా అని పరమేశ్వరను విలేకరులు ప్రశ్నించగా.. "నేను ఎప్పుడూ పోటీలోనే ఉంటాను.. అది పెద్ద సమస్య కాదు. నేను 2013లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీ అధికారంలోకి వచ్చింది. అదంతా నా ఒక్కడి ఘనత అని నేను ఎప్పుడూ చెప్పలేదు. ఆ ఎన్నికల్లో నేను ఓడిపోయాను. ఒకవేళ నేను గెలిచివుంటే ఏం జరిగివుండేదో నాకు తెలియద"ని బదులిచ్చారు. ముఖ్యమంత్రిని మార్చాలని హైకమాండ్ అనుకుంటే.. మీ పేరును పరిగణనలోకి తీసుకోమ్మని కోరతారా అని అడగ్గా.. "ఆ పరిస్థితి రానివ్వండి అప్పుడు చూద్దాం, అలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు" అని పరమేశ్వర అన్నారు. దళితుడిని సీఎం చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉందని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# రూ.5వేల కోట్లు చెల్లించండి.. సందేసర సోదరులకు సుప్రీం ఆదేశాలు!

**న్యూఢిల్లీ:** గుజరాత్ వ్యాపారవేత్తలు సందేసర సోదరుల ఆర్థిక కుంబకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పలు బ్యాంకుల వద్ద రుణాల ఎగవేతకు పాల్పడిన సందేసర సోదరులు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు అంగీకరించారు. వారి విజ్ఞప్తికి సుప్రీం కోర్టు అంగీకరించింది. డిసెంబర్ 17లోపు ఆ మొత్తాన్ని చెల్లిస్తే వారిపై నమోదైన అన్నీ క్రిమినల్ కేసులపై విచారణ నిలిపివేస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. నితిన్ సందేసర, చేతన్ సందేసర,దీప్తి సందేసర ఇతర కుటుంబ సభ్యులు స్టెర్లింగ్ బయోటెక్ లిమిటెడ్ అనే కంపెనీని ప్రమోట్ చేశారు. ఈ సంస్థ భారత్‌తో పాటు, విదేశీ బ్యాంకుల్లో విదేశీ శాఖల నుంచి రూ.13వేల కోట్లకు (అంచనా)పైగా రుణాలు తీసుకున్నారు. ఆ రుణాలను డొల్ల కంపెనీల ద్వారా విదేశాలకు మళ్లించి, బ్యాంకులకు నష్టం కలిగించారని కేంద్ర దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. ఈ కేసు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (%ూచీదీ%) స్కామ్ కంటే పెద్దదిగా భావించబడుతోంది. పీఎన్‌బీ స్కామ్ (నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ) సుమారు రూ. 13,500 కోట్లుకాగా.. సందేసరా బ్రదర్స్ స్కామ్ రూ. 14,000 కోట్లకు పైగా ఉంది. ఇది భారత బ్యాంకింగ్ రంగంలోనే అతిపెద్ద మోసాలలో ఒకటిగా పరిగణలో ఉంది. స్టెర్లింగ్ బయోటెక్ సంస్థపై పదుల సంఖ్యలో ఆర్థిక నేరానికి పాల్పడ్డారనే కేసులు నమోదయ్యాయి. వాటిపై సుప్రీం కోర్టులో సుదీర్ఘంగా విచారణ జరుగుతూ వస్తోంది.



ఈక్రమంలో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల్ని తిరిగి చెల్లిస్తామని సందేసర సోదరులు ముందుకు వచ్చారు. ఇదే అంశంపై జరిగిన విచారణలో సందేసర సోదరుల విజ్ఞప్తికి సుప్రీం కోర్టు సమ్మతి తెలిపింది. డిసెంబర్ 17 లోగా వారు రుణదాత బ్యాంకులకు రూ.5,100 కోట్ల వన్ టైమ్ సెటిల్‌మెంట్ చెల్లించాలనే షరతు విధించింది. ఈ సందర్భంగా సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. నితిన్ సందేసర,చేతన్ సందేసర సహా నిందితులపై సీబీఐ,ఈడీ,పీఎంఎల్ఏ కింద దాఖలు చేసిన అన్ని కేసులను సెటిల్‌మెంట్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత క్రిమినల్ విచారణ నిలిపివేస్తామని ఉత్తర్వులో పేర్కొంది. ఆ ఉత్తర్వులో, ప్రజాధనాన్ని తిరిగి పొందడం ప్రాథమిక లక్ష్యం అని బెంచ్ నొక్కి చెప్పింది. మోసం చేసిన మొత్తాన్ని తిరిగి ఇస్తే నేరారోపణలను పొడిగించడం వల్ల ప్రయోజనం ఉండదని పేర్కొంది.

## సీజేఐ ప్రమాణస్వీకారానికి రాహుల్‌గాంధీ రాకపోవడం సిగ్గుచేటు



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ భారత నూతన ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుకాకపోవడం సిగ్గుచేటని బీజేపీ మండిపడింది. ముఖ్యమైన కార్యక్రమాలకు దుమ్మా కొట్టడం ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించింది. సీజేఐ ప్రమాణస్వీకారానికి ప్రభుత్వం నుంచి అందరు ప్రముఖులు హాజరయ్యారని, కానీ ప్రతిపక్ష నుంచి రాహుల్‌గాంధీగానీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేగానీ రాకపోవడం సిగ్గుచేటని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఇంతటి కీలకమైన కార్యక్రమానికి దుమ్మాకొట్టడం ద్వారా ప్రజాస్వామ్య సంప్రదాయాలను మళ్లీమళ్లీ అగౌరవపరిచే వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారో, సీజేఐ ప్రమాణస్వీకారానికి ఎందుకు దుమ్మా కొట్టారో అనే సంగతి ఎవ్వరికీ తెలియదని బీజేపీ అధికార ప్రతినిధి అమిత్ మాళవీయ విమర్శించారు. కర్ణాటకలో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య అంతర్గత కలహాలు విపరీతమవుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఏమీ చేయలేకపోతోందని ఆరోపించారు.

## భారత్‌కు రష్యా బంపరాఫర్



**న్యూఢిల్లీ:** భారత్‌కు రష్యా బంపరాఫర్ ప్రకటించింది. రోస్‌నెఫ్ట్, లుకోయిల్ వంటి ప్రధాన రష్యన్ చమురు సంస్థలపై అమెరికా గత వారం ఆంక్షలు విధించడంతో, రష్యా తన ముడి చమురును రెండేళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ ధరలకు భారత్‌కు అందించేందుకు సిద్ధమైంది.భారత రిఫైనర్లకు యురల్స్ ధర డెలివరీ ప్రాతిపదికన డేటెడ్ బ్రెంట్‌తో పోలిస్తే బ్యారెల్‌పై ఏడుడాలర్ల వరకు తగ్గించింది. ఈ ఆఫర్ డిసెంబర్‌లో లోడ్ అయ్యే, జనవరిలో భారత్‌కు చేరే కార్గోలపై వర్తించనుంది.అమెరికా ఆంక్షలకు ముందు యురల్స్ బ్యారెల్‌కు మూడు డాలర్ల వరకు డిస్కౌంట్ ఇచ్చింది.

రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై ఆంక్షలు అమలులోకి వచ్చిన తర్వాత భారత రిఫైనర్లు రష్యన్ చమురు ఆర్డర్లు తగ్గించాయి. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి తర్వాత భారత్ చౌకైన చమురును విస్తృతంగా దిగుమతి చేసుకుంది. కానీ ఆంక్షల కారణంగా దిగుమతి నిలిపివేసింది.

అమెరికా ఆంక్షలు రష్యా చమురు వ్యాపారంపై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో రష్యా ప్రధాన చమురు ఉరల్స్‌ను డెలివరీ ఆధారంగా బ్రెంట్ ముడి చమురు కంటే బ్యారెల్‌కు ఏడు డాలర్ల వరకు తగ్గింపుతో భారత రిఫైనరీలకు అందించేందుకు రష్యా సిద్ధమైంది. ఆంక్షలు లేనప్పుడు ఈ తగ్గింపు మూడు డాలర్లుగా ఉండగా, ఇప్పుడు రెండింతలు అయింది. తాజా తగ్గింపు ధరతో వచ్చే చమురు డిసెంబర్ నెలలో లోడ్ అయి జనవరిలో భారత్‌కు చేరే అవకాశం ఉంది.

రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌తో పాటు గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సుర్గుట్‌నెఫ్టెగాస్‌పై కూడా అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో భారత రిఫైనర్లు మధ్యప్రాచ్యం సహా ఇతర ప్రాంతాల నుండి ఎక్కువ ముడి చమురును కొనుగోలు చేస్తున్నారు. రష్యా చమురు ధరలు తగ్గడం భారత్‌కు తాత్కాలిక లాభం కలిగించవచ్చు. కానీ ఆంక్షల కారణంగా సరఫరా స్థిరత్వం అనిశ్చితంగా మారింది. రిఫైనర్లు తక్కువ ధరల ఆకర్షణతో రష్యన్ చమురును కొనుగోలు చేయడానికి సిద్ధమవుతున్నా, దీర్ఘకాలంలో అమెరికా ఆంక్షలు వాణిజ్యాన్ని మరింత క్లిష్టం చేయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. మూడేళ్ల క్రితం ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత నుంచి తక్కువ ధరల కారణంగా రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తోంది. నవంబర్ 21 నుంచి అమెరికా ఆంక్షలు అమల్లోకి రావడంతో భారతీయ రిఫైనరీలు రష్యా చమురు ఆర్డర్లను కొంతకాలం నిలిపివేశాయి. ఈ వారంలో ఉరల్స్ చమురు ధర భారీగా తగ్గడంతో భారత రిఫైనరీలు తిరిగి కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపాయి. ఆంక్షలు లేని సంస్థల నుంచి చమురు కొనుగోలుకు సిద్ధమయ్యాయి.

## 'సర్' సర్వేకు వచ్చే ఎన్నికల అధికారులను బంధించండి.. కాంగ్రెస్ మంత్రి వివాదస్పద వ్యాఖ్యలు




కాంగ్రెస్ మంత్రి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితాపై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కోసం వచ్చే ఎన్నికల అధికారులను నిర్బంధించాలని అన్నారు. దీనిపై బీజేపీ స్పందించింది. ఆ మంత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఓటరు జాబితాపై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం (ఈసీ) అమలు చేస్తున్నది. అయితే ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. కాగా, జార?ండ్‌కు చెందిన కాంగ్రెస్ మంత్రి ఇర్ఫాన్ అన్సారీ ఒక సభలో వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం (సర్)లో భాగంగా ఎన్నికల అధికారులు ఇళ్లకు వచ్చినప్పుడు వారిని బంధించాలని ప్రజలను కోరారు. 'ప్రతి ఒక్కరూ 'సర్'కు వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలి. బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో) ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడానికి వస్తున్నారు. బీఎల్‌వో మీ ఇంటికి వస్తే వారిని లోపల నిర్బంధించండి. నేను వచ్చిన తర్వాతే విడుదల చేయండి' అని అన్నారు. మరోవైపు జార?ండ్ ఆరోగ్య మంత్రి ఇర్ఫాన్ అన్సారీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. ఆయన వ్యాఖ్యలు బాధ్యతారహితమైనవని విమర్శించింది. మంత్రి అన్సారీపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ డిమాండ్ చేశారు.

# అక్రమాలకు అడ్డుకట్ట

-మొదటిపేజీ తరువాయి

కీలక అడుగు వేసింది. ఇన్నాళ్లు కేవలం వ్యవసాయ భూములకు మాత్రమే ఇస్తున్న 'పట్టా' (లేదా టైటిల్) విధానాన్ని ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వర్తింపజేయాలని యోచిస్తోంది. దీని ప్రకారం.. ఆస్తి యజమానుల పేరు మీద పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తరుచూ వెలుగు చూస్తున్న అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు, అలాగే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం వంటి సమస్యలను ప్రభుత్వం చాలా గౌరవంగా తీసుకుంది. ముఖ్యంగా ఆస్తి వివాదాలు ఎక్కువై కోర్టులకు ఎక్కుతుండటం, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం వల్లే ఈ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మార్పుల కోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల అధికారులు కలిసి కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు.రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో మానవ ప్రమేయాన్ని తగ్గించి.. అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా.. అత్యాధునికమైన 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని వినియోగించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ టెక్నాలజీ గొప్పతనం ఏంటంటే.. ఒకసారి ఆస్తి వివరాలు ఇందులో నమోదైతే, వాటిని మార్చడం లేదా చెరిపివేయడం అసాధ్యం.ఒక వ్యక్తి పేరు మీద ఇప్పటికే రిజిస్టర్ అయిన ఆస్తిని.. మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఈ సిస్టమ్ అస్సలు ఒప్పుకోదు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు వంటి నిషేధిత జాబితాలోని ఆస్తుల వివరాలను ఈ టెక్నాలజీలో నిక్షిప్తం చేస్తారు. వాటిని ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తే... సాఫ్ట్‌వేర్ వెంటనే తిరస్కరిస్తుంది. దీనివల్ల సబ్ రిజిస్ట్రార్ల పాత్ర లేకుండానే అక్రమాలు ఆగిపోతాయి.డబుల్ రిజిస్ట్రేషన్ల బెడద, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించడానికి 'సర్వే నంబర్ బ్లాక్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కొత్త సిస్టమ్‌లో.. ఒక సర్వే నంబర్‌లో ఎంత భూమి విస్తీర్ణం ఉంది.. అందులో ఎంత రిజిస్ట్రేషన్ అయింది.. ఎంత మిగిలి ఉంది అనే లెక్కలు పక్కాగా తెలుస్తాయి. ఉన్న భూమి కంటే ఒక్క గజం ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నించినా.. సాఫ్ట్‌వేర్ వెంటనే లావాదేవీని ఆపేస్తుంది.రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో కొనుగోలుదారులను మోసం చేసే విధానానికి కూడా ఈ కొత్త విధానంలో అడ్డుకట్ట పడుతుంది. వెంచర్లలో రోడ్లు, పార్కులు వంటి మౌలిక వసతుల కోసం స్థలాన్ని కేటాయించకుండా.. ఆ స్థలాన్ని కూడా ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు. ఇకపై.. లేఅవుట్‌లోని రోడ్లు, పార్కులను ముందే డిక్లేర్ చేసి, మిగిలిన ప్లాట్ల విస్తీర్ణం వాస్తవ భూమికి సరిపోతేనే రిజిస్ట్రేషన్లు జరిగేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయనున్నారు.ఈ టైటిల్ విధానం అమల్లోకి వస్తే.. భవిష్యత్తులో ఆస్తిపై ఎవరి పేరు మీద, ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఆస్తి ఉంది అనే పూర్తి వివరాలు ఒకే పత్రంలో ఉంటాయి. దీనివల్ల నకిలీ పత్రాలు సృష్టించి అమ్మే ముఠాల ఆటలు సాగవు. ఆస్తి తగాదాలు సగానికిపైగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తున్నది.కొత్త విధానంలో.. ఆస్తి చరిత్రను పూర్తిగా పరిశీలించేందుకు 1983 నుంచి ఉన్న ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) వివరాలను కూడా అనుసంధానించనున్నారు. దీనివల్ల ఆ ఆస్తి గత 40 ఏళ్లుగా ఎవరెవరి చేతులు మారింది.. లింక్ డాక్యుమెంట్లు సరిగ్గా ఉన్నాయా అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం కావడం వల్ల ఆస్తి చరిత్ర మొత్తం ఆన్‌లైన్‌లో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.

# టెంపుల్ కారిడార్



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తోంది, ఇప్పటికే హ్యామ్ విధానంలో దాదాపు రూ.లక్ష కోట్ల రోడ్డు ప్రాజెక్టులు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ముఖ్యమైన రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తాజాగా.. మరో కొత్త రహదారి అందుబాటులోకి రానుంది. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నుంచి నిజామాబాద్ జిల్లాలోని బాసర వరకు ప్రతిపాదించిన ముఖ్యమైన టెంపుల్ కారిడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.380 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ ఆదివారం ప్రకటించారు. తాను పంపిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆమోదం తెలిపి నిధులు విడుదల చేయడంలో సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రతిపాదిత టెంపుల్ కారిడార్ తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను అనుసంధానించనుంది. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుంచి నిజామాబాద్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం వరకు ఈ కారిడార్ విస్తరించి ఉంటుంది. ధర్మపురి, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, భీమ్‌గల్ లింబాద్రిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, బాసర ఆలయాలను కలుపుతూ నిర్మించనున్నారు. ఈ కారిడార్ పూర్తయితే.. ఉత్తర తెలంగాణలోని ముఖ్యమైన శైవ, వైష్ణవ, శక్తి, విద్యా దేవాలయాలను ఒకే గొలుసుకట్టులో సందర్శించడానికి భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.ప్రస్తుతం ఈ పుణ్యక్షేత్రాలకు వెళ్ళడానికి ఉన్న రోడ్లు చాలా వరకు ఇరుకుగా, గుంతలతో, కొన్ని చోట్ల మరమ్మతులకు గురై ఉన్నాయి. కారిడార్ నిర్మాణం వల్ల రహదారులు వెడల్పుగా.. మెరుగైన నాణ్యతతో తయారవుతాయి. నాణ్యమైన రోడ్ల కారణంగా ధర్మపురి- బాసర మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ఈ కారిడార్ మార్గంలో ఉన్న చిన్న పట్టణాలు, గ్రామాల ప్రజలకు పర్యాటక, వాణిజ్య రంగాలలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. తెలంగాణలోని ఆధ్యాత్మిక వైభవాన్ని దేశవ్యాప్తంగా అంతర్జాతీయంగా విస్తరించడానికి ఈ కారిడార్ కీలకంగా మారుతుంది.ప్రస్తుతం ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, లింబాద్రి గుట్టలను కలుపుతూ ఉన్న రోడ్లు జిల్లా, రాష్ట్ర రహదారులుగా ఉన్నాయి. వీటిలో చాలా మార్గాలలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటం, వాహనాల వేగానికి అనుగుణంగా రోడ్ల వెడల్పు లేకపోవడం, కొన్నిచోట్ల భారీ వాహనాల రాకపోకలు పెరగడం వల్ల త్వరగా గుంతలు పడటం వంటి సమస్యలు ఉన్నాయి. టెంపుల్ కారిడార్ నిర్మాణం ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపుతుందని అధికారులు భావిస్తున్నారు.

# జగన్, కేటీఆర్ చర్చోపచర్చలు



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో కెసిఆర్, జగన్ మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలు అందరికీ తెలిసిన విషయమే. పరస్పర రాజకీయ ప్రయోజనాల కోసం ఎంత దూరమైనా ఇద్దరు వెళ్తారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడి రాజకీయ ప్రయోజనాలకి పెద్దపీట వేశారు. అయితే ఇప్పుడు ఇద్దరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. వారిద్దరూ ఉమ్మడి శత్రువుగా భావించే చంద్రబాబు ఏపీకి సీఎం అయ్యారు. ఆయన సన్నిహితుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారు. ఆపై చంద్రబాబు కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటువంటి తరుణంలో చంద్రబాబు విషయంలో కెసిఆర్ పార్టీ వైఖరి మారింది. కానీ జగన్ మాత్రం అదే శత్రుత్వంతో మెలుగుతున్నారు. ఎందుకంటే ఏపీలో నేరుగా ప్రత్యర్థి కాబట్టి. ప్రస్తుతం బెంగళూరులో ఎక్కువగా గడుపుతున్న జగన్మోహన్ రెడ్డి ఇటీవల హైదరాబాద్ వెళ్లారు. అక్కడ భారీగా జన సమీకరణ చేశారు. హైదరాబాదు నుంచి బెంగళూరు చేరుకున్న జగన్మోహన్ రెడ్డిని తాజాగా ప్రైవేటు కార్యక్రమంలో కలుసుకున్నారు కేటీఆర్. వాటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

అయితే తెలుగు రాష్ట్రాల్లో ఈ రెండు పార్టీలకు చంద్రబాబుఉమ్మడి శత్రువు. ఆపై కాంగ్రెస్ అంటే వ్యతిరేక స్వభావం. బిజెపితో కలవాలనుకున్న వీలు లేని పరిస్థితి. ఏ కూటమిలో చేరే పరిస్థితి కూడా లేదు. ఇటువంటి సంకట స్థితిని ఆ రెండు పార్టీలు ఊహించి ఉండవు. అయితే ప్రస్తుతం ఆరోగ్యం రీత్యా కెసిఆర్ అంత క్రియాశీలకంగా లేరు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ అన్ని తానై వ్యవహరిస్తున్నారు. అయితే ఆయన నేరుగా జగన్మోహన్ రెడ్డితో చర్చలు జరపడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. అసలు జగన్మోహన్ రెడ్డితో కేటీఆర్ ఏం చర్చించారు? రాజకీయంగా కలిసి అడుగులు వేయబోతున్నారా? లేకుంటే ఎన్నికల వరకు వేచి చూడాలనుకుంటున్నారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. అయితే తప్పకుండా కొద్ది రోజులపాటు వేచి ఉండాల్సిందేనని ఇద్దరు నేతలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. 2029 ఎన్నికల ముందున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుందామని నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది.ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో బిజెపిని తెలుగుదేశం పార్టీ విడిచిపెట్టదు. జనసేన సైతం ఆ సాహసం చేయదు. అందుకే లేనిపోని రాజకీయాలు చేయడం కంటే గతం మాదిరిగా ఒంటరి పోరాటమే ఆ రెండు పార్టీలకు ముందున్న కర్తవ్యం. మరోవైపు జగన్మోహన్ రెడ్డితో పాటు కేటీఆర్ కు కేసులు వెంటాడుతున్నాయి. ఈ క్షణంలోనైనా వారి అరెస్టు జరుగుతుందని ప్రచారం నడుస్తోంది. అయితే వారు జైలుకు వెళ్తే పార్టీలు ఎవరు నడుపుతారు అన్నది ప్రశ్న. ఆ ఇద్దరు నేతలకు చెల్లెళ్ల నుంచి ప్రమాదం ఉంది. తెలంగాణలో కవిత, ఏపీలో షర్మిల సోదరులను విభేదించి రాజకీయాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే చెల్లెళ్లను ఎలా కట్టడి చేయాలో తెలియక ఇద్దరు మల్ల గుల్లాలు పడుతున్నారు. దీనిపై సోషల్ మీడియాలో సైతం సెటైర్లు పడుతున్నాయి.

## ప్రభుత్వం సిద్ధంగా ఉంది

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లను కూడా ఖరారు చేసింది. ఇదిలా ఉండగా, పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరగాల్సి ఉండగా, ప్రధాన న్యాయమూర్తి సెలవులో ఉండటం వలన విచారణ జరగలేదు. ఈ కేసు మంగళవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా నోటిఫికేషన్ జారీ చేయడానికి సిద్ధంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,733 పంచాయతీలు, 1,12,288 వార్డులకు మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.

## విద్యతోనే పేదల ఇంట్లో వెలుగులు

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే.. రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కొడంగల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆడబిడ్డల ఆత్మగౌరవంతో బతికేలా ఉండాలని తమ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. ప్రతి పేద తల్లి కళ్లల్లో ఆనందం చూడాలని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. అదానీ, అంబానీలతో పోటీ పడేలా సోలార్ ప్లాంట్స్ నిర్వహణను మహిళలకు అప్పగించామని వివరించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామని వివరించారు.

హైటెక్ సిటీ శిల్పారామంలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు స్టాల్స్ సైతం ఏర్పాటు చేశామని వివరించారు. ఆడబిడ్డలు తయారు చేసిన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు. మీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంచి చదువు అందించడం ఒక్కటే మార్గమని సూచించారు. మీ పిల్లలు గొప్పగా చదువుకుంటేనే మీ జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అందుకే అక్షయ పాత్ర ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో 28 వేల మంది విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని చెప్పారు. ఏ విద్యార్థి ఆకలితో ఇబ్బంది పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందించే కార్యక్రమం తీసుకువస్తున్నామన్నారు. బిడ్డల గురించి కన్నతల్లి ఆలోచించినట్లుగా%శా% తమ ప్రభుత్వం ఆలోచించి వారి ఆకలి తీరుస్తోందని తెలిపారు.

ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి మెడికల్, వెటర్నరీ, అగ్రి, పారామెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాలలు , ఏటీసీలను, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలు, సైనిక్ స్కూల్ తీసుకొచ్చామని వివరించారు. విద్య ఒక్కటే తరగని ఆస్తి అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి గొప్ప చదువుల కోసం కొడంగల్‌కు వెళ్లాలనేలా ఈ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. 16 నెలల్లో అంతర్జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్‌ను మార్చాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారని చెప్పారు. మూడేళ్లల్లో ప్రాజెక్టు పూర్తి చేసి కొడంగల్ భూములను కృష్ణా జలాలతో తడుపుతామని విశ్వాసం వ్యక్తం చేశారు . లగచర్ల పారిశ్రామిక వాడను అంతర్జాతీయ పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దుతామని స్పష్టం చేశారు. త్వరలోనే కొడంగల్ ప్రజలు రైలు కూతను కూడా వినబోతున్నారన్నారు. కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల నెరవేరబోతుందన్నారు. మరో తొమ్మిది నెలల్లో రైల్వే లైన్ ఏర్పాటు పనులు ప్రారంభంకానున్నాయని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమలు సైతం ఏర్పాటు కాబోతున్నాయని వివరించారు. అభివృద్ధిలో కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్‌గా మారుస్తామని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోండంటూ ప్రజలకు సూచించారు. ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న సారె ఇందిరమ్మ చీరలని.. ఇవి ప్రతి ఆడబిడ్డకు చీర చేరేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. రాజకీయాలకు అతీతంగా కొడంగల్‌ను అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధికి అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆడబిడ్డలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.


## బీసీలకు కాంగ్రెస్ చేస్తున్న ద్రోహాన్ని ఎండగడతాం

-మొదటిపేజీ తరువాయి

జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బడ్జెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బడ్జెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు.

## కోట్లపేట

-మొదటిపేజీ తరువాయి



ధర పలికింది. హెచ్‌ఎండీఏ పరిధిలోని ఖరీదైన భూములను ఆన్‌లైన్‌లో వేలం వేయడానికి ప్రభుత్వం నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసిన విషయం విదితమే. మొత్తం 9.90 ఎకరాలకు గాను రూ.1,355.33 కోట్ల ఆదాయం హెచ్‌ఎండీఏకు సమకూరింది. కొద్ది రోజుల క్రితం రాయదుర్గంలోని 7.67 ఎకరాలకు తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన వేలంలో రూ.1,357 కోట్లకు ఒక సంస్థ దక్కించుకుంది. అక్కడ కనీస ధర ఎకరాకు రూ.101 కోట్లుగా నిర్ణయించగా, వేలంలో రూ.177 కోట్లు పలికింది. ఈ నేపథ్యంలో తాజాగా కోకాపేట నియోపొలిస్‌లోని భూములకు ఎకరం కనీస ధర రూ.99 కోట్లు నిర్ణయించగా, రూ.137.25 కోట్లు పలికింది.


# రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్‌లో అల్లూరి విద్యార్థుల మెరుపు

**కరాటేకిక్‌బాక్సింగ్‌లో త్రిపుల్ గోల్డ్ మన్యం ప్రతిభకు రాష్ట్రవ్యాప్త ప్రశంసలు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** రాష్ట్ర స్థాయి కరాటే, కిక్‌బాక్సింగ్ పోటీల్లో అల్లూరి జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపి మూడు బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 23న శ్రీకాకుళం 7వ రోడ్ జంక్షన్‌లోని వైఎస్ఆర్ కళ్యాణమండపంలో నిర్వహించిన 1వ రాష్ట్ర స్థాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025లో ఈ విజయాలు నమోదయ్యాయి. కుంగ్‌ఫూ కిక్‌బాక్సింగ్ కోచ్‌లు హేమంత్ మరియు హరి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. 58 కేజీల కిక్‌బాక్సింగ్ విభాగంలో బంగారు పతకం వంతాల బాలేష్ హుకుంపేట మండలం, తడిగిగి పంచాయతీ, కొండచీడిపుట్టుకు చెందిన వంతాల బాలేష్ జూనియర్ కిక్‌బాక్సింగ్ 58 కేజీ కేటగిరీలో ప్రత్యర్థులను ఓడిస్తూ రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించాడు. కరాటే కటాస్ విభాగంలో గోల్డ్ తామర్ల రమేశ్‌బాబు పాడేరు మండలం, సలుగు పంచాయతీ, చీడిమెట్ట గ్రామానికి చెందిన తామర్ల రమేశ్ బాబు కరాటే కటాస్ విభాగంలో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ తన ఖాతాలో వేసుకున్నాడు. 50 కేజీల కిక్‌బాక్సింగ్‌లో మరో స్వర్ణం ఉల్లి చరణ్ పెద్దబయలు మండలం, వనభంగి పంచాయతీ, కొండచీమ ఉకుర్భ గ్రామానికి చెందిన ఉల్లి చరణ్ కిక్‌బాక్సింగ్ 50 కేజీల విభాగంలో మెరిసి బంగారు పతకం గెలుచుకున్నాడు. మాస్టర్ల అభినందనలు ఆల్ రౌండర్ నేషనల్ కోచ్‌లు నందక దోర, రామారావు, షేక్ హుసేన్, సాగేనీ, రాజేశ్వరరావు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి కిక్‌బాక్సింగ్, కరాటే మాస్టర్లు కూడా పతక విజేతలకు అభినందనలు తెలియజేశారు.



# గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి





**౦ వైజాగ్ కేజీహెచ్‌లో అరకు ఎమ్మెల్యే రేగం,మత్యలింగమ్ పర్యటన**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే రేగం మత్యలింగమ్,వైజాగ్ కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో సోమవారం ఆకస్మిక పర్యటన నిర్వహించారు. గిరిజనులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని వైద్య అధికారులకు స్పష్టంగా తెలియజేశారు. కేజీహెచ్‌లో వివిధ వ్యాధులతో చికిత్స పొందుతున్న గిరిజన రోగులను ప్రత్యక్షంగా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులతో గత కొద్ది రోజులుగా గిరిజన ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో రోగులు చేరుతున్న నేపథ్యంలో, వారికి సమగ్ర వైద్యం అందించడంలో ఎటువంటి లోపాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వైద్యులను ఆదేశించారు. పర్యటనలో దుంబ్రిగూడ మండలం కోసంగి గ్రామానికి చెందిన కదుతూరి మణితేజ్ సహా పలువురు రోగులను ఎమ్మెల్యే పలకరించి ధైర్యం చెప్పారు. తదుపరి కేజీహెచ్ ఎస్టీ సెల్‌ను సందర్శించి అక్కడి సిబ్బంది నుంచి సేవలపై వివరాలు తెలుసుకున్నారు. గిరిజన రోగుల చికిత్స, అడ్మిషన్ ప్రాసెస్, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన కేసులపై మరింత వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఎస్టీ సెల్ బృందానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ డాక్టర్ సంపత్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి భద్రతడిమాండ్ ఆధారిత పంటలపై రైతుల్లో అవగాహన పెంపు





**పి. గొందూరులో "రైతన్న మీ కోసం" కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు**

**అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో అవకాశాలపై కీలక సూచనలు**

**సామాన్యుడి అస్త్రంఅల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలం ౦ పి. గొందూరులో నిర్వహించిన "రైతన్న మీ కోసం" కార్యక్రమంలో ఈరోజు ఏపీ టూరిజం డైరెక్టర్ మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు పాల్గొన్నారు. రైతుల ఆదాయాభివృద్ధి, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రాచుర్యం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పలు కీలక విషయాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. రమేష్ నాయుడు మాట్లాడుతూ, ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి నీటి భద్రత ముఖ్యమని, ప్రభుత్వ సహకారంతో దీన్ని మరింత బలోపేతం చేయవచ్చని, డిమాండ్ ఆధారిత పంటల సాగు ద్వారా రైతులు మార్కెట్ ధోరణులకు అనుగుణంగా అధిక లాభాలు పొందవచ్చని, గ్రామీణ ప్రాంతాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపనతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అగ్రిటెక్ పరిజ్ఞానం ద్వారా దిగుబడులు, ప్రయోజనాలు రెండూ గణనీయంగా మెరుగుపడతాయని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే ఆర్థికసాంకేతిక మద్దతు రైతుల చేతికి మరింత చేరాలని, వివరించి చెప్పారు. ప్రస్తుత గ్లోబల్ మార్కెట్ పరిస్థితుల్లో, సాంకేతికతప్రాసెసింగ్ పరిశ్రమలతో అనుసంధానమైన వ్యవసాయమే భవిష్యత్తుకు మార్గం చూపుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటగుల్లి సుబ్బారావు, వీఆర్వో వెంకటలక్ష్మి, సచివాలయ సిబ్బంది, మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. స్థానిక అధికారులురైతుల మధ్య ప్రత్యక్ష సమాచారం పంచుకునే వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది. గ్రామీణ రైతాంగాన్ని స్వావలంబన వైపు దారితీసే కార్యక్రమాలుగా "రైతన్న మీ కోసం" నిలుస్తున్నాయని స్థానిక రైతులు అభిప్రాయపడ్డారు.

## ఫరూఖ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణనికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..

**హెచ్ఎండిఏ నిధులు 40 లక్షలు రూపాయలతో మంజూరైన స్కూల్ ప్రహరీ గోడ**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఫరూఖ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎండిఏ 40 లక్షలు రూపాయలతో మంజూరైన స్కూల్ ప్రహరీ గోడ, స్కూల్ లో మరమ్మతులు పనులకు నిర్మాణనికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వ, రఘు నాయక్, మహ్మద్ ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి,అందే మోహన్, ముబారక్ ఆలీ ఖాన్, ఖదీర్, మాధవలు యాదవ్, మసూద్ ఖాన్,రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, బాల గంగ దర్ తిలక్, సాయి కుమార్, కొప్పునూరి ప్రవణ్,కరుణాకర్, దిలీప్, మురళీమోహన్(అప్పి) బీరప్ప,శంకర్, పాషా, శ్రీను నాయక్,గోపాల్ నాయక్, రాజేష్ గౌడ్, సుదర్శన్, మనీష్,జగదీశ్ ,వాసు, తదితరులు పాల్గొన్నారు..



## బీజేపీ పార్టీ నాయకులు కంబాల శ్రీనివాస్ సేవలెన్నో

**కబ్బడి టోర్నమెంట్ ఖరీదైన బహుమతులు ప్రకటించిన కంబాల**

**ప్లేయర్ కు ఏమైనా అయితే మాకు సంబంధం లేదని చేతులు దులుపుకుంటున్న కంబాల**

**సామాన్యుడు అస్త్రం దేవీపట్నం:** మండలంలో పజులబాదు సుబ్రహ్మణ్యం స్వామి షష్టి కబడ్డీ టోర్నమెంట్ కు ఖరీదైన బహుమతులు ప్రకటించారు బిజెపి నేత కంబాల శ్రీనివాస్ బాధ్యతగల టోర్నమెంట్లో మొదటినుండి కడవరకు బాధ్యత వహించే వాళ్లే ప్లేయర్ కు ఏమన్నా అవుతే మాకు సంబంధం లేదని చేతులు దులుపుకోవడం ఎంతవరకు కరెక్ట్ ని పలు విమర్శలు కంబాల శ్రీనివాసులు మీద వస్తున్నాయి. బహిరంగనే పాంప్లెంట్ మీద కొట్టించడం ఎంతవరకు కరెక్ట్ అని పలువురు అంటున్నారు. కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ కి బాధ్యత వహిస్తారా ఖరీదైన బహుబతులు ప్రకటించి ప్లేయర్స్ ఎలా పోయినా పరవాలేదు అంటారా అనేది వేచి చూడాల్సిన అవసరం ఉంది.




## సికిల్ సెల్ ఎనీమియా బాధితురాలికి కలెక్టర్ చేయూత

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** అల్లూరి జిల్లా సీతారామరాజు జిల్లా పాడేరు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సోమవారం కొయ్యూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సరమండ లక్ష్మి అనే మహిళకు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చేయూతనందించారు. సికిల్ సెల్ ఎనీమియా అనే తీవ్రమైన రక్తహీనత వ్యాధితో బాధపడుతున్న బాధితురాలికి, ఆమెకు జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో కలెక్టర్ స్వయంగా కుట్టు మిషన్ను అందజేశారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. లక్ష్మికి కుట్టు మిషన్ ఇవ్వడం ద్వారా ఆమె ఆర్థికంగా కొంత స్థిరపడటానికి అవకాశం కలుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఇందిరమ్మ ఇళ్ల సామాగ్రి ధరలు తగ్గించాలని డిమాండ్

**జీఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీకి మణుగూరులో స్థలం కేటాయించాలని వినతి**

**ఐటిడిఏ పిఓకు వినతిపత్రాలు అందజేసిన మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** పినపాక ఏజెన్సీ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల కోసం అవసరమైన నిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులకు సరసమైన ధరలకు అందించాలని కోరుతూ మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ సోమవారం జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ బి.రాహుల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సామాగ్రి అధిక ధరల కారణంగా నిలిచిపోయినట్లు తెలిపారు. సిమెంట్, ఇసుక, ఇనుము వంటి నిర్మాణ సామాగ్రి ధరలు భారీగా పెరగడంతో గిరిజన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుర్గ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అవసరాలను తక్కువ ధరలకు లేదా సబ్సిడీ ధరలకు అందిస్తే వేలాది గిరిజన కుటుంబాలు లబ్ధి పొందుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. లబ్ధిదారుల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని అభ్యర్థించినట్లు తెలిపారు. అదేవిధంగా, గిరిజన విద్యార్థుల శ్రేయస్సు కోసం జిఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీకి మణుగూరు మండలంలో స్థలం కేటాయించాలని మరో వినతిపత్రం కూడా పి.ఓ బి.రాహుల్‌కు సమర్పించారు పిఓ స్థలం విషయమై మణుగూరు తహశీల్దార్ కి వ్రాశారు. ఈ రెండు అంశాలపై పి.ఓ. రాహుల్ సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఏజే. రమేష్, కే.బ్రహ్మ చారి




**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం 4వ జిల్లా మహాసభలు 23 24 తేదీలలో కామ్రేడ్ కూకట్ల శంకర్ నగర్ కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ ప్రాంగణంలో రెండు రోజులు ఘనంగా జరిగాయి రెండో రోజు సోమవారం మహాసభ ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ కమిటీలు అధ్యక్షుడుగా కే. బ్రహ్మచారి కార్యదర్శిగా ఏజే. రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా జీలకర్ర పద్మ, పిట్టల అర్జున్, గద్దల శ్రీనివాస్ రావు, ఎస్ఏ. నబి, దొడ్డ రవికుమార్, బి.వెంకట రాజు, ఈసా వెంకటమ్మ, సహాయ కార్యదర్శిగా కే.సత్య, జి. ధనలక్ష్మి, భూక్య రమేష్, విజయగిరి శ్రీనివాస్, వజ్జా సుశీల, బండారు శరత్ రాజేష్ లు ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ 45 మందితో మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కే. బ్రహ్మచారి, ఏజే.రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దుచేసి నాలుగో కోడులను ప్రవేశపెట్టిందన్నారు వెనక్కి తగ్గేవరకు అలుపెరుగని పోరాటం నిర్వహిస్తామన్నారు.

# మాకు ఆయుధాలకు లైసెన్సులు ఇవ్వండి

బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

షాద్ నగర్ నియోజకవర్గం ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్జెంటుగా రాజీనామా చేయాలి

దిశా ఎన్ కౌంటర్ తరహాలో నిందితులకు శిక్ష పడాలి

షాద్ నగర్ ప్రొబిషనరీ ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్సై శ్రీరాములను వెంటనే ఉద్యోగం నుండి తప్పించాలి

హత్యకు గురైన దళితుడు రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఎందుకు రాలేదు..?

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ఎక్కడ?

ఫాస్ట్ ట్రాక్ కోర్టు వెంటనే ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రభుత్వం చెక్ ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు

ఎర్ర రాజశేఖర్ కుటుంబానికి పూర్తిస్థాయి న్యాయం జరగాల్సిందే..





**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఆపదలో ఉన్న వారిని పోలీసులు రక్షించకపోతే ఈ ప్రభుత్వం వారికి రక్షణ కల్పించకపోతే.. ఎక్కడ ఏ సంఘటన జరిగినా బహుజన వర్గాలే చితికి పోతున్నారని వారి రక్షణకు గ్రేహౌండ్స్, ఆక్టోపస్ తరహాలో ఒక కమాండో ఫోర్స్ నిర్మించి అవసరమైతే అది మీ చేతుల్లోనే పెట్టుకుని పేదల చేతికి వారి రక్షణ నిమిత్తం ఆయుధాలు ఇవ్వండి వాటికి లైసెన్సులు కూడా ఇవ్వండి అప్పుడు వాళ్ళ ప్రాణాలు వాళ్లే కాపాడుకుంటారు.. అంటూ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఎల్లంపల్లి గ్రామంలో దళితుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు గురైన సందర్భంగా అతని కుటుంబాన్ని పరామర్శించడానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ సతీమణి ఎర్రవాణి, తండ్రి ఎర్ర మల్లేష్ తదితర కుటుంబ సభ్యులను స్థానిక నాయకుడు మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడిన అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వంపై సంచలన విమర్శలు చేశారు. బహుజన ప్రజలను రక్షించడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని హోం మంత్రిత్వ శాఖను తన చేతుల్లో పెట్టుకొని పేదలను ఆపదలు కాపాడకపోతే ఆ పదవి ఎందుకని వెంటనే రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు గురైన నేపథ్యం వెనుక పోలీసుల నిర్లక్ష్యం నిండుగా కనిపిస్తుందని ఆయన ఆరోపించారు. న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ కు వెళ్తే ప్రొఫెషనరీ ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐ శ్రీరాములు మృతుని పట్ల అతని కుటుంబ సభ్యుల పట్ల పరకశంగా వ్యవహరించారని వారి చావుకు వీరు కూడా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని వెంటనే వీరిని సర్వీస్ నుండి తొలగించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. పరువు హత్య సంఘటనకు బాధ్యత వహించి ఇక్కడ పర్యవేక్షణ నిర్వహిస్తున్న అధికారులపై కూడా శాఖ పరమైన చర్యలు చేపట్టాలని ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కెసిఆర్ మరియమ్మ కేసులో పోలీసులపై కఠిన చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. పరువు హత్య జరిగి మనిషి ప్రాణం అత్యంత దారుణంగా అవమానియా రీతిలో సంఘటన జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ముఖ్యంగా సంబంధిత శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ మంత్రులు బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించడం లేదని ప్రశ్నించారు. మృతుడి తండ్రి మల్లేష్కు నూట మూడు డిగ్రీల జ్వరం ఉన్నా కూడా ఎవరు ఎందుకు పలకరించడం లేదని ఆర్ఎస్ ప్రవీణ్ ప్రశ్నించారు. డెక్కన్ సిమెంట్ వ్యవహారంలో కన్నులు పెట్టి బెదిరించిన ముఖ్యమంత్రి అనుచరుడు రోహన్ రెడ్డి లాంటి వారిని వెంటనే కాపాడి మంత్రి కొండ సురేఖ ఇంటికి పోలీసులు పంపించిన ముఖ్యమంత్రి ఇలాంటి బహుజన వర్గాల వారు రక్షణ కోరితే ఎందుకు ముఖ్యమంత్రి స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రికి ప్రజలను పాలించే నైతిక హక్కు లేదని ఈ సంఘటనకు బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉన్నత వర్గాలకు ఆయుధాలు ఎలా లైసెన్సీ ఇచ్చి ఇస్తారో అలాగే బహుజనుల చేతికి ఆయుధాలు ఇచ్చి వాటికి లైసెన్స్ కల్పించి వారి రక్షణ వారు చేసుకునే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సవాల్ విసిరారు. ప్రభుత్వం సంఘటన జరిగినప్పుడు ఇచ్చి ఏదో చేతులు దులుపుకుంటే సరిపోదని, దిశా తరహాలో జరిగిన ఎన్కౌంటర్ మాదిరిగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు కఠిన శిక్ష పడేవిధంగా చూడాలని, నిర్భయ కేసులో ఇలాంటి చర్యలు తీసుకున్నారు అలా చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# మహిళల అభ్యున్నతికి పెద్దపీట

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

నియోజకవర్గానికి 92 వేల చీరలు

మొదటి విడతలో 50 వేల ఇందిర చీరలు పంపిణీ

మహిళల ఆత్మగౌరవానికే ప్రతికగా ఇందిరమ్మ చీరలు

గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు పంటచేలకు రక్షణగా నిలిచాయి

షాద్ నగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యాఖ్యలు



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆయా మండలాల అధికారుల సమక్షంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళా సమాఖ్య సభ్యురాలు అదేవిధంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ చీరల పంపిణీ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోజయ్య, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాది జెడ్పిటిసిలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, షాద్ నగర్ మైనార్టీ నేతలు జమ్రుద్ ఖాన్, ఎండి సర్వర్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, మహిళా సమాఖ్య నాయకురాలు అరుంధతి రెడ్డి, రఘునాయక్, వీరేశం, జగదీశ్వరప్ప, శ్రీధర్ రెడ్డి, హరీందర్ రెడ్డి, జంగా నరసింహ యాదవ్, హాజిపల్లి సుదర్శన్ స్థానిక ఎమ్మార్వో నాగయ్య, ఎంపీడీవో బన్సిలాల్ తదితరులతో పాటు ఏపీఎం భగవంతు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితువు పలికారు. ప్రతీ మహిళకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ చీరలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చీరల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 92 వేల చీరలు ప్రభుత్వం పంపిణీ చేయబోతుందని, ఇందులో మొదటి విడుదల 50 వేల చీరలు ప్రస్తుతం గ్రామీణ ప్రాంత మహిళలకు తొలి విడతలో చీరలను పంపిణీ చేస్తున్నారని, ఆయన వివరించారు. గతంలో గతంలో ప్రభుత్వం ఇచ్చిన పంటచేలా రక్షణకు కట్టుకున్నారని అలా కాకుండా ఇప్పుడు ప్రభుత్వం ఎంతో జాగ్రత్తలు తీసుకుని సిరిసిల్ల చేనేత కార్మికుల ద్వారా చీరలను తయారు చేయించి ప్రత్యేకంగా ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేస్తున్నామని అన్నారు. నేత కార్మికులకు ఈ పనులు అప్పజెప్పినందుకు ఎంతో నాణ్యంగా చీరలు తయారు చేయడం జరిగిందని దీంతో ఆలస్యం జరిగినందుకు దసరాకు మహిళలకు చీరలు ఇవ్వలేదని ఇప్పుడు మంచి చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇంకా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రభుత్వం మహిళల పేరుతోనే మంజూరు చేస్తోందని, మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరిగేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే స్థానిక అధికారులకు సూచించారు..

# పటాన్చెరులో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్.




**అస్త్రం, 25 నవంబర్, అమీన్పూర్.** పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఐ డి ఏ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తయ్యాయని, అతి త్వరలో ఆస్పత్రికి సంబంధించిన పూర్తి స్థాయి సామాగ్రి రాబోతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం ఆస్పత్రి వైద్యులు, విభాగం అధికారులతో కలిసి ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ..187 కోట్ల రూపాయలతో ఆస్పత్రి నిర్మాణ పనులు శరవేగంగా చేయడం జరిగిందని తెలిపారు. ఆస్పత్రి సివిల్ వర్క్ పూర్తి కావడం జరిగిందని.. ఆపరేషన్ థియేటర్, స్కానింగ్ మెషిన్లు, ఇతర పరికరాల కోసం 23 కోట్ల 56 లక్షల రూపాయల నిధులు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ఆసుపత్రి ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. నూతన ఆసుపత్రి అందుబాటులోకి రావడం ద్వారా పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు పైసా ఖర్చు లేకుండా అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

## జనగాం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలి



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగాం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎక్స్ లో ట్యాగ్ చేయటం జరిగింది జనగాం జిల్లా నిరుపేద విద్యార్థులు ఉన్నారు కేంద్రీయ విద్యాలయం మంజూరు అయితే ఇక్కడ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారు జనగాం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు అయితే రూపు రేఖలు మారిపోతాయి అన్ని రంగాల్లో ముందున్న విద్యారంగంలో కొంచెం వెనుకబడి ఉన్నాము రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మా జనగాం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని కోరుకుంటున్నాం

## జనగామ అమ్మ క్యాంటీన్





**సామాన్యుడి అస్త్రం జనగామ** కాసర్ల దీప్తి ప్రశాంత్, పూర్ణిమ పరశురాములు గారు మానవత దృక్పథంతో జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించి ఘనంగా మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా మీ మీ గ్రామస్థాయి మండల స్థాయిలో నియోజకవర్గస్థాయిలో నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలిని తీర్చాలని ప్రజలు యువత భాగస్వాములై సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కాసర్ల పూర్ణిమా పరశురాములు వారి కుటుంబ సభ్యులకి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి కొయ్యడ రవి, బింగి నరసింహులు ఇరుగు సిద్ధులు, నీల గిరి ముదిరాజ్, ఎనగందుల కృష్ణ, శ్రీనివాస్, గుర్రం ఉపేందర్, వైట్ల శివ, అంకం తిరుమలేష్, నల్ల ఉపేష్, గుర్రం సాయి, ఉల్లెంగుల మణి,ఎండి అఫ్రోజ్ ,కోయాడ నాని, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## ఆడబిడ్డలకు సారేగా ఇందిరమ్మ చీరల పంపిణీ



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నవాభుపేట గ్రామంలో ఆడబిడ్డలకు సారేగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి నాగేందర్ పటేల్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ఉచిత విద్యుత్, సన్నబియ్యం, సబ్సిడీ గ్యాస్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉపయోగపడుతున్నాయని బొల్లంపల్లి నాగేందర్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూడిద రాజయ్య, బూడిద సదానందం, రాజు, ముత్తినేని ఉపేందర్, మైదం సాయి, సిద్దు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## మాజీ కౌన్సిలర్ నాగరాజును పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ 12వ వార్డ్కు చెందిన మాజీ కౌన్సిలర్ గుర్రం నాగరాజు ఈ రోజు ఉదయం జరిగిన బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించారు. జనగామ వీవర్స్ కాలనీలోని నాగరాజు వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అవసరం ఐతే నా సొంత నీలిమలో హాస్పిటల్ లో వైద్య సహకారం అందిస్తామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# శ్రీకృష్ణుడికి లేని కుల వివక్ష మీకెందుకు..

**ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు**

**మా మాదిగ జాతికి చెందిన జాంబవంతుడి కూతురును శ్రీకృష్ణుడు వివాహమాడలేదా..?**

**ఎల్లంపల్లిలో మాదిగ బిడ్డను హత్య చేసింది యాదవుడే కదా..!**

**లోకంలో ఇదేం ధర్మమని ప్రశ్నించిన "మందకృష్ణ మాదిగ"**

**అందరూ సమానమేనని హిందూ ధర్మ రక్షకులు ముందుకు రండి**

**కుల మత వివక్షలేని రాజ్యాన్ని స్థాపిద్దాం**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల వివక్ష రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలి**

**కరోనా కంటే ప్రమాదకర కుల వ్యవస్థను నిర్మూలించాలి**

**ఎర్ర రాజశేఖర్ బెయిల్ రాకూడదు.. జైల్లో ఉన్నప్పుడే పూర్తి విచారణ సాగాలి**

**పోలీసు, రెవెన్యూ, ఎస్సీ కమిషన్ అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి**

**ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించిన మందకృష్ణ మాదిగ**

**ఎర్ర రాజశేఖర్ కుటుంబానికి పరామర్శ – స్థానిక అధికారులతో ఫోన్లో సంప్రదింపులు**





**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** హిందువుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణ భగవానుడు సాక్షాత్తు వివాహమాడింది తమ మాదిగ జాతికి చెందిన జాంబవంతుడు కుమార్తె జాంబవతి అని ఆ దేవుడికి లేని వివక్ష యాదవుడికి ఎందుకని ? ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎల్లంపల్లి గ్రామంలో ఇటీవల దళితుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు గురైన సందర్భంగా సోమవారం ఎర్ర రాజశేఖర్ దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ సతీమణి ఎర్రవాణి, అతడి తండ్రి ఎర్ర మల్లేష్ తదితరు కుటుంబ సభ్యులను మందకృష్ణ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు దారి తీసిన విషయాలను వారి నుండి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ స్థానిక మీడియాతో మందకృష్ణ మాదిగ మాట్లాడారు. హిందువులు పూజించే శ్రీకృష్ణుడు, యాదవులకు ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడు ఆనాడు తమ జాతికి చెందిన జాంబవంతుడు కుమార్తె జాంబవతిని వివాహమాడారని ఆయనకు లేని కుల వివక్ష ఇక్కడ యాదవులకు ఎందుకని ? మందకృష్ణ మాదిగ అన్నారు. ఎల్లంపల్లి గ్రామంలో దళితుడు ఎర్ర రాజశేఖర్ సోదరుడు యాదవ యువతిని ప్రేమించిన కారణంగా ఆ యువతి తండ్రి వెంకటేష్ ఒక యాదవుడని అతనికి తమ దైవం శ్రీకృష్ణ భగవానుడు గురించి తీయలేదని ప్రశ్నించారు. భగవంతుడే కులాలను విశ్వసించకుండా వివాహమాడి నప్పుడు అప్పుడు యాదవ వంశ పెద్దలకు లేని వివక్ష ఇక్కడ సమాజంలో కుల వివక్ష ఎందుకు వచ్చిందని ఘాటుగా ప్రశ్నించారు. సమాజంలో పెట్రేగిపోతున్న కుల వివక్షను రూపుమాపడానికి హిందూ ధర్మ రక్షకులు, సనాతన ధర్మాన్ని కాపాడే వారు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భగవంతుడు సమాజంలో కుల మతాలకు అతీతంగా అందరిని సమానంగా చూడమని బోధించాడని మరి హిందూమతం లోని ఇలాంటి వివక్షలు పెరిగి చంపేందుకు కారణం అవుతుంటే వీటిపై మాట్లాడడానికి హిందూ ధర్మ రక్షకులు ముందుకు రావలసిన సమయం ఆసన్నమైందని సూచించారు. కుల వివక్ష కరోనా కంటే ప్రమాద కరమైనదని, కరోనా ను రూపుమాపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ఆ మహమ్మారిని పారద్రోలు ఎందుకు ఇలాంటి ప్రచార చర్యలు తీసుకున్నారు ప్రత్యేక నిధులు కేటాయించారు కుల వివక్షను కూడా రూపుమాపేందుకు అలాంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష వెంటనే పోదని కాకపోతే రాబోయే భవిష్యత్తులో కచ్చితంగా ఇది మంచి ఫలితాన్ని ఇస్తుందని మందకృష్ణ మాదిగ అన్నారు. అతడు ఎర్ర రాజశేఖర్ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపిన పోలీసులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. అయితే వారికి తొందరగా బెయిల్ రాకుండా జాగ్రత్తలు పోలీసులు తీసుకోవాలని సూచించారు. నిందితులు జైల్లో ఉన్నప్పుడే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వారికి శిక్ష పడే విధంగా ప్రత్యేక చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కమిషన్ వెంటనే స్పందించి రాజశేఖర్ కుటుంబానికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇల్లు ఒక కోటి రూపాయల ఎక్స్గ్రేషియా అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో ఆయన ఫోన్లో మాట్లాడారు. అదేవిధంగా పోలీసు శాఖ అధికారులతో పాటు స్థానిక ఆర్డిఓ, ఎమ్మార్వో సరితతో ఫోన్లో మాట్లాడి బాధితులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహకారాన్ని అందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. మిగతా హత్య కేసులతో పార్టీ ఈ కేసును ప్రభుత్వం చూడకూడదని పరోహత్యను ప్రత్యేకంగా చూసి ఇందులో కఠినతరమైన చట్టాలను అమలు చేసి బాధితులకు శిక్ష పడితేనే సమాజంలో మార్పు వస్తుందని మందకృష్ణ మాదిగ ఆకాంక్షించారు. దేశంలో జరుగుతున్న మతాల ఘర్షణలో చనిపోయే వారి సంఖ్య అదే విధంగా రాజకీయ హత్యలు వీటన్నింటి కంటే కుల వివక్షతో జరిగే హత్యలే ఎక్కువగా ఉన్నాయని అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. మందకృష్ణ వెంట రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, కాంగ్రెస్ దళిత విభాగం నాయకులు జంగారు రవి, బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా







**అస్త్రం, చందానగర్ :** శేరిలింగంపల్లి చందానగర్ సర్కిల్21 కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ, చందు యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల శ్రమకు తగిన విధంగా వేతనాలు అందకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.వారు కార్మికుల కోసం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీసం ?26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు కార్మికులను మోసగించాయని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా ప్రతి మున్సిపల్ కార్మిక కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా నాయకులు చందు యాదవ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సంవత్సరానికి 15 రోజుల క్యాజువల్ లీవ్, జాతీయ పండుగలకు సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ధర్నాలో ఏఐటీయూసీ నాయకులు కొమ్ము పరమేష్, జై శ్రీనివాస్, కొండలయ్య, మహేందర్, అంజి, బిక్షపతి, మధు, బాలకృష్ణ, మొగులమ్మ, ఏకలవ్య, లావణ్య, లత, జయమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్మికులు చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖకు వినతి పత్రం సమర్పించారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం కు రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు



**అస్త్రం, శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిన నేపథ్యంలో, పాఠశాల నిర్మాణం కోసం అవసరమైన స్థల కేటాయింపుపై ఎమ్మెల్యే గాంధీ కీలక చర్యలు చేపట్టారు.సోమవారం అమీం పేట్‌లోని హెచ్ఎండిఏ కార్యాలయంలో హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను ఎమ్మెల్యే గాంధీ మర్యాద పూర్వకంగా కలిసి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్టు రూపొందించబడింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అవకాశం లభించడం ఎంతో గర్వకారణం. అడగగానే రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన తరఫున, నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గంలో ఆధునిక సదుపాయాలతో, అన్ని హంగులతో కూడిన ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం హెచ్ఎండీఏ పరిధిలో సరిపడా స్థలం అత్యవసరమని, ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారిని కోరినట్టు తెలిపారు. దీనికి ప్రతిస్పందించిన కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించడం హర్షణీయమని పేర్కొన్నారు.శేరిలింగంపల్లి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఇకపై మా నియోజకవర్గ విద్యార్థులు మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందబోతున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకు కీలకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే గాంధీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పాఠశాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన, అంతర్జాతీయ ప్రమాణాల విద్యను పొందుతారని, ఇది భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు.

## ఆమీన్పూర్ లో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారు , పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు.



**అస్త్రం, 25 నవంబర్, ఆమీన్పూర్.**మెయిన్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అమీన్పూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారు, ఎమ్మెల్సీ శ్రీ అంజిరెడ్డి గార్లతో కలిసి ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు.

## మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శంకుస్థాపన



**అస్త్రం, మియాపూర్:** మియాపూర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా రూ.22 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మంచి నీటి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో ఈ రోజు ముజాఫర్ అహ్మద్ నగర్, శ్రీరంగాపురం కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, అత్యవసరం ఉన్న చోట, నిత్యం మంచి నీటి కొరత ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని, ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, అదేవిధంగా ప్రతి కాలనీ లో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచ్చెమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ సునీత, నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు చీరలు అందించిన- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య...

**శంకర్ పల్లి :** సోమవారం శంకర్ పల్లి ఎంపీడీవో సమావేశ మందిరంలో శంకర్ పల్లి మండలానికి సంబంధించిన మహిళలకు ఉన్నతి – తెలంగాణ ప్రగతి పేరిట డ్వాక్రా సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ "ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వేలాది గృహిణులకు ఆనందం కలిగిస్తుందన్నారు. ప్రతి మహిళకు గౌరవం, సంతోషం చేరేలా ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టడం శుభ పరిణామమని కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గంలో ప్రతి ఒక్క డ్వాక్రా మహిళల లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి చీరలు అందజేసేలా అధికారును ఇప్పటికే ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేందర్. ఎంపీడీవో వెంకయ్య గౌడ్, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కా శెట్టి చంద్రమోహన్, పొద్దుటూరు మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, శంకర్ పల్లి ఏఎంసి డైరెక్టర్లు, డ్వాక్రా సంఘం మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప రెడ్డి గూడా పాఠశాలలో ప్రాణ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం

**పాల్గొన్న డాక్టర్ వినయ్ బెజుగం, డాక్టర్ల బృందం....**

**శంకర్ పల్లి :** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 15 వార్డులో గల అయ్యప్ప రెడ్డిగూడెం లోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో స్థానిక ప్రాణ: ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మాత్రలు, సిరప్ లు అందించారు. ప్రాణ: ఆసుపత్రి తరపున డాక్టర్ వినయ్ విద్యార్థులకు నోటుబుక్కులు, కలర్ పెన్సిళ్లు, పెన్నులు ఉచితంగా అందించారు. పాఠశాలలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించిన ప్రాణ: ఆసుపత్రి వైద్య బృందానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సదాలక్ష్మి, ఉపాధ్యాయులు సునీత, గీతాంజలి, తాహిర్ అలీ, నాయకులు మహేష్, విద్యార్థులు కాలినివాసులు పాల్గొన్నారు.




# జిహెచ్ఎంసిలో ఓసిల దందా

## టెలికాం నగర్ భవనానికి రహస్యంగా సర్టిఫికెట్ జారీ!

అస్త్రం, శేరిలింగంపల్లి / నిఘా విభాగం

హైదరాబాద్ ఐటీ క్యారిడార్‌కు అతి సమీపంలో ఉన్న టెలికాం నగర్‌లో రోజురోజుకు అక్రమ భవనాల సంఖ్య పెరిగిపోతోంది. ఏ మూల చూసినా అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవనాలే కనిపిస్తున్నాయి. కానీ ఆశ్చర్యం ఏంటంటే ఈ అన్నీ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయనే స్థానికుల ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిర్మాణదారుల దగ్గరనుండి లక్షలలో వసూళ్లు చేస్తు అనుమతులకు విరుద్ధంగా ఉన్న భవనాలకు సైతం ఓసిలు ఇస్తున్నారు. ప్రభుత్వానికి భారీ మొత్తంలో నష్టం కలిగేలా టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అక్రమాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

**ఓసి కోసం నిబంధనలు**

మార్టిగేజ్ భాగం జిహెచ్ఎంసి ఆధీనంలోనే!

భవన నిర్మాణానికి ముందు మార్టిగేజ్ పెట్టిన స్థలం-భవనం నిర్మాణం పూర్తైన తర్వాత కూడా నిబంధనలకు లోబడి నిర్మాణం జరిగిందా లేదా అన్న దానిపై ఆధారపడి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) జారీ అవుతుంది. జిహెచ్ఎంసి ప్రవేశపెట్టిన ఈ విధానం ప్రకారం, టౌన్ ప్లానింగ్ నియమాలను అతిక్రమించి ఒక్క అంగుళం అయినా అదనంగా నిర్మించినా, ఆ భాగం శాశ్వతంగాజిహెచ్ఎంసి పేరుతోనే నమోదు అయిపోతుంది. ఫలితంగా ఆ ఫ్లాట్, ఆఫీస్ స్పేస్ లేదా అదనంగా నిర్మించిన ఏ భాగమైనా నిర్మాణదారుడు ఇతరులకు అమ్మే అవకాశం పూర్తిగా కోల్పోతారు.

**బిల్డర్ జిమ్మిక్కులు :**


ఈ నియమాల వల్ల నిర్మాణదారులు ఓసి పొందేందుకు తప్పనిసరిగా అనుమతుల్లో పేర్కొన్నట్టే నిర్మాణం చేయాల్సి ఉంటుంది. అయితే ప్రాక్టికల్‌గా చూస్తే, పెద్ద మొత్తంలో ఫీజులు తగ్గించుకోవాలని కొంతమంది బిల్డర్లు మార్టిగేజ్ నిబంధనలను తప్పించుకునే దారులు వెతుకుతున్నారు. ఇలాంటి నిర్మాణాలకు మరియు నిర్మాణదారులకు అభయమిస్తూ అదికారులు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. టెలీ కామ్ నగర్ లో గల ప్లాట్ నెంబర్ 279 స్తలానికి 2017లో స్టిల్ట్ ం 3 అంతస్తుల నిర్మాణానికి అనుమతి పొందిన ఈ భవనానికి 2023 ఫిబ్రవరి 6వ తేదీ వరకు నిర్మాణం పూర్తి చేయాలని నిబంధనలు విధించారు. అయితే నిర్మాణం ఆఖరి రోజుకు ముందురోజే పూర్తయిందని చెప్తూ 05 ఫిబ్రవరి 2023 న భవన యజమాని ఓసి కోసం దరఖాస్తు చేసుకున్నారు.

**ప్రస్తుత టౌన్ ప్లానింగ్ అధికారి నిర్వాకం:**

శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు బిల్డర్లతో కలిసి నడుస్తున్నారనే ఆరోపణలు ఊపందుకుంటున్నాయి. నిబంధనలను పట్టించుకోకుండా, లక్షల్లో వసూళ్లు చేసుకుంటూ అనుమతులకు సంబంధం లేని నిర్మాణాలకే కూడా ఓసిలు జారీ చేస్తున్నారని స్థానికులు బహిరంగంగా చెబుతున్నారు. అయితే టెలీ కామ్ నగర్ లో గల భవనాన్ని పరిశీలనకు వెళ్లిన అప్పటి టౌన్‌ప్లానింగ్ అధికారులు భవన నిర్మాణం అనుమతులకు విరుద్ధంగా ఉండడం, రోడ్ ను ఆక్రమించి కాంపౌండ్ వాల్ నిర్మించడం ఎటువంటి సెట్ బాక్ లు లేకపోవడంతో అధికారులు ఆక్యుపెన్సీ ఇవ్వడం కుదరదని ధరకాస్తును రిజెక్ట్ చేశారు. అయితే ఇదే భవనానికి ఇటీవల "బిల్డ్ నౌ" విధానం పేరుతో ఓసి జారీ కావడం స్థానికుల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది. అప్పట్లో స్పష్టంగా రాదు అని చెప్పిన నిర్మాణానికి ఇప్పుడు ఓసి ఎలా జారీ అయ్యింది. "ఎవరికి, ఎంత ఇచ్చారు?" అనే చర్చలు జోరందుకున్నాయి. టెలికాం నగర్‌లో అక్రమాలకు హద్దులు లేకున్నాయనే వాస్తవం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ అక్రమాల వెనుక ఉన్న శక్తులు ఎవరు? ఓసి కోసం తెర వెనకాల జరిగే లావాదేవీలు ఎంత? ప్రభుత్వ ఆదాయం గండికొట్టి ఎవరి జేబులోకి వెళ్ళాయి? ఈ ప్రశ్నలకు జిహెచ్ఎంసి వివరణ ఇవ్వాలంటూ స్థానికలు డిమాండ్ చేస్తున్నారు.



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం



GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
TOWN PLANNING SECTION
BUILDING PERMIT ORDER

| | | |
|---|---|---|
| FILE No. | : | 3/C11/04761/2016 |
| PERMIT No. | : | 3/C11/01098/2017 |
| DATE | : | 06 February, 2017 |


To,
Sri/Smt.
S VIJAYA LAXMI
RESI NO 252, VIJAYA NAGAR COLONY, HYD, HYDERABAD, TELANGANA

Sir / Madam,
Sub: Building Permission - sanctioned - Reg
Ref: Your Application dated: 18 November, 2016 u/s 388, 428 & 433 of HMC Act, 1955 & A.P. Urban Areas (Dev), Act, 1975 and A.P.Building Rules 2012.

Your application submitted in the reference has been examined with reference to the rules and regulations in force and permission is hereby sanctioned conditionally as detailed below:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT AND LICENSED PERSONNEL DETAILS: | | | |
| 1 | Applicant | S VIJAYA LAXMI | Lic.No. | NA |
| 2 | Developer / Builder | NA | Lic.No. | CA/2014/62610 |
| 3 | Licensed Technical Person | LAVANYA LATA LINGAM (Architect) | Lic.No. | |
| 4 | Structural Engineer | | | |
| 5 | Others | NA | | |
| B | SITE DETAILS | | | |
| 1 | T.S. No./Survey no./Gram khantam/Abadi | 91 | | |
| 2 | Premises No. | NA | | |
| 3 | Plot No./Door No./House No. | 279 | | |
| 4 | Layout / Sub Divn. No. | 2333/MP2/HUDA/92 | | |
| 5 | Road/Street | TELECOM EMPLOYEE CO-OPRETIVE | | |
| 6 | Locality | Gachibowli Village | | |
| 7 | Town/ City | Hyderabad | | |
| C | DETAILS OF PERMISSION SANCTIONED | | | |

2017 లో స్టిల్ట్ ం3 అంతస్తులకు తీసుకున్న అనుమతి



TS-bPASS

OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
OCCUPANCY CERTIFICATE
Revocation Letter

Dated: 29-03-2023.

Lr. No: 351084/GHMC/0628/2023/OCC

To,
Smt. S VIJAYA LAXMI,
W/o S P HARI DAYAL,
P NO 252, VIJAYA NAGAR COLONY, HYDERABAD,
TELANGANA.

Dear Sir/Madam,

Sub : GHMC- Serilingampally Circle 20 – Proposals submitted for release of Occupancy Certificate situated at : 279, Street/Road: TELECOM EMPLOYEE CO-OPERATIVE, Locality: TELECOM EMPLOYEE CO-OPERATIVE, : 91, Gachibowli(V), Serilingampally Circle 20, Serilingampally Zone, Serilingampally(M), GHMC, Rangareddy(Dist) in an extent of 185.81 Sq.mts belonging to Smt. S VIJAYA LAXMI –Post verification conducted - Misrepresentation of facts – Revocation of OC – Reg.

Ref :
1. Provisional Occupancy Certificate Application No :351084/GHMC/0628/2023/OCC 14-03-2023
2. Building Permit Number Date:
3. Post verification dt 29-03-2023.
4. As per Provision of GHMC TSbPASS Act. 2020
5. G.O.Ms.No. 168 MA&UD, Dt.07-04-2012. And its time to time Amendments

With reference to the subject and references cited, it is to inform that the proposal submitted for Occupancy Certificate of building consisting of In : 279, Street/Road: TELECOM EMPLOYEE CO-OPERATIVE, Locality: TELECOM EMPLOYEE CO-OPERATIVE, : 91, Gachibowli(V), Serilingampally Circle 20, Serilingampally Zone, Serilingampally(M), GHMC, Rangareddy(Dist), has been examinedas per the provisions of GHMC TSbPASS Act. 2020 and Building Rules issued vide GO.Ms.No. 168 MA&UD. dt:07.04.2012 & it's time to time amendments, the Occupancy Certificate issued vide reference 2nd cited is here by Revoked based on the following reasons:

As per the inspection & scrutiny of report of the TPS & ACP, the site under reference and noticed the applicant has constructed building consisting of Stilt + 3 upper floors for residential use purpose and noticed that the building has been constructed as per sanctioned plan with more than 10% deviation cannot permissible limit is assessed duly not satisfying of Rule 26(d) of G.O.Ms.No.168, MA dt:7-4-2012 and also constructed compound wall with in the 9.0 m Road portion. Hence the submitted proposal is here by revocation.

Inspected the site under reference and noticed the applicant has constructed building consisting of Stilt + 3 upper floors for residential use purpose and noticed that the building has been constructed as per sanctioned plan with more than 10% deviation cannot permissible limit is assessed duly not satisfying of Rule 26(d) of G.O.Ms.No.168, MA dt:7-4-2012 and also constructed compound wall with in the 9.0 m Road portion. Hence the submitted proposal is here by revocation.

The percentage of setback deviation is more than 10%.

టౌన్ ప్లానింగ్ అధికారులు ఓసి రద్దు చేస్తూ ఇచ్చిన రివకేషన్ పత్రం



BuildNow

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
OCCUPANCY CERTIFICATE


| | | | |
|---|---|---|---|
| OC Proceedings No: | 000757/GHMC/00691/IAOC/C20/2025 | OC Issued Date: | 26/05/2025 |
| Building Permit No: | 3/C11/01098/2017 | Building Permit Date: | 06/02/2017 |
| Building File No: | 3/C11/04761/2016 | | |
| Building Commencement Letter submitted by the Applicant | 20/04/2017 | | |
| Building Completion Certificate submitted by the Architect | 05/02/2023 | | |

The Architect/LTP have given the Building Completion Certificate that the building has been completed as per the specifications of Building Permit Order and it is declared that the building conforms in all respects to the requirements of the building regulations contained under the statutory provisions in the respective GHMC TG-bPASS Act and Building Bye Laws/ Rules issued by the Govt.

**This is to certify that the building has been inspected and is declared fit for occupation.**

| | |
|---|---|
| A. APPLICANT DETAILS | |
| A. Name of the Owner/Developer | Smt S VIJAYA LAXMI |
| B. LOCATION OF THE PROPOSED SITE | |
| Plot No. / H.No | 279 |
| Survey Number | 91 |
| Locality | TELECOM EMPLOYEE CO OPERATIVE |
| Street/Road | - |
| Village | Gachibowli |
| Mandal | Serilingampally |
| District | Rangareddy |
| Circle | Serilingampally Circle 20 |
| Zone | Serilingampally Zone |
| C. DETAILS OF THE COMPLETED BUILDING | |
| Due date for completion of the building | 06/02/2023 |
| Date on which completion notice submitted | 05/02/2023 |
| Whether it is completed within the stipulated time | Yes |
| Site Area (Sq.mts) Building Permit order | 185.81 |
| Road Affected Area (Sq. mts) | 0.0 |
| Net Site Area (Sq. mts) | 185.81 |

మే 2025 లో ఓసి సర్టిఫికెట్ ని ఇచ్చిన బిల్డనౌ పత్రం




## ‘స్వయంభు’ రిలీజ్.. బిగ్ యాక్షన్ వీడియోతో ప్రకటన

చాలారోజుల తర్వాత స్వయంభు సినిమా గురించి అప్‌డేట్ ఇచ్చారు. నిఖిల్ హీరోగా నటిస్తున్న ఈ మూవీని పాన్ ఇండియా రేంజ్‌లో దర్శకుడు భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13న ఈ మూవీని విడుదలచేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ క్రమంలోనే అదిరిపోయే రేంజ్‌లో ఒక వీడియోను షేర్ చేశారు. ఇందులో సంయుక్త, నభా నటేష్ హీరోయిన్లు. ‘ఠాగూర్’ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో లెజెండరీ వారియర్ క్యారెక్టర్‌లో నిఖిల్ కనిపించనున్నారు . ‘బాహుబలి, ఆర్ఆర్ఆర్’ వంటి భారీ చిత్రాలకు పని చేసిన సినిమాటోగ్రాఫర్ కేకే సెంథిల్ కుమార్ ‘స్వయంభు’లో తన మ్యాజిక్ చూపించనున్నారు” అని యూనిట్ పేర్కొంది.

## ఫైనల్‌గా ఓటీటీలోకి రక్షిత్ శశివదనే.. ఇంతకీ ఏ ప్లాట్‌ఫాంలోనో తెలుసా..?

‘పలాస 1978’ సినిమాతో యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు యువ హీరో రక్షిత్ ఈ యంగ్ హీరో నటించిన చిత్రాల్లో ఒకటి శశివదనే రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కోమలీ ప్రసాద్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. ఈ ఏడాది అక్టోబర్ 10న థియేటర్లలో విడుదలైన శశివదనే బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం సన్ నెక్ట్స్‌లో నవంబర్ 28న ప్రీమియర్ కానుంది. ఈ మూవీలో ప్రవీణ్ యెండమూరి, తమిళ నటుడు శ్రీమాన్, కన్నడ యాక్టర్ దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ కీలకపాత్రలు పోషించారు. గౌరీ నాయుడు సమర్పించిన ఈ చిత్రాన్ని ఎస్వీఎస్ కన్‌స్ట్రక్షన్స్, ఏజీ ఫిలిం కంపెనీతో కలిసి అహితేజ బెల్లంకొండ నిర్మించారు. మరి ఓటీటీలో ఎలాంటి స్పందన రాబట్టుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.




# డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా పతంగ్ సినిమా విడుదల

న్యూ టాలెంట్‌ను ఎంకరైజ్ చేయడంలో ఎప్పుడూ ముందుండే సురేష్ ప్రొడక్షన్స్ అధినేత, ప్రముఖ నిర్మాత డి.సురేష్ బాబు తాజాగా ‘పతంగ్’ చిత్ర టీమ్‌తో చేతులు కలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రంను ప్రత్యేక్షంగా వీక్షించి, చిత్ర టీమ్‌ను ప్రశంసించిన ఆయన ‘పతంగ్’ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తన సమర్పణలో చిత్రాన్ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. పతంగుల పోటీతో రాబోతున్న ఈ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం ‘పతంగ్’. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, డి.సురేష్ బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ‘ మా చిత్రానికి ప్రముఖ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్, అభిరుచి గల నిర్మాత డి.సురేష్‌బాబు సమర్పణలో రిలీజ్ కానుండటం ఆనందంగా ఉంది. ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా వుంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా వుండటంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో వుంటుంది అన్నారు.



ఎంతో కలర్‌ఫుల్‌గా ఉండే ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి. సినిమా చూస్తున్నంత సేపు ఆ పంతగుల పోటీ మీలో ఉత్సుకతను కలిగిస్తుంది. తప్పకుండా మా పతంగ్ చిత్రం అన్నివర్గాల వారిని అలరిస్తుందనే నమ్మకం వుంది. కొత్త కంటెంట్‌ను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా ప్రయత్నాన్ని తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం వుంది. డిసెంబరు 25న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం’ అని తెలిపారు

# పంత్‌ను కాదని రాహుల్‌కు కెప్టెన్సీ.. కారణమిదే?

సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు టీమిండియా కెప్టెన్ సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఎంపికైన సంగతి తెలిసిందే. రెగ్యూలర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గైర్హాజరీ కారణంగా జట్టు పగ్గాలను రాహుల్‌కు బీసీసీఐ సెలక్షన్ కమిటీ అప్పగించింది. అయితే తొలుత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్‌ను తాత్కాలిక వన్డే కెప్టెన్‌గా నియమిస్తారని వార్తలు వచ్చాయి. పంత్ ప్రస్తుతం సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో మెన్ ఇన్ బ్లూకు స్టాండ్ ఇన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. దీంతో అతడికే జట్టు సారథ్య బాధ్యతలు అప్పగిస్తారని అంతా భావించారు. కానీ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ మాత్రం రాహుల్ వైపే మొగ్గు చూపింది. అయితే పంత్‌కు కాకుండా రాహుల్‌ను నియమించడానికి గల కారణాన్ని బీసీసీఐ అధికారి ఒకరు తాజాగా వెల్లడించారు. “సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌లో మాత్రమే కేఎల్ రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. శుభ్‌మన్ గిల్ తిరిగి న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ సమయానికి అందుబాటులో వచ్చే అవకాశముంది. అతడు తన గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నాడు. ఇక రిషబ్ పంత్ సంవత్సర కాలంలో కేవలం ఒక వన్డే మ్యాచ్ మాత్రమే ఆడాడు. అందుకే అతడిని కెప్టెన్సీ ఎంపికకు పరిగణలోకి తీసుకోలేదు” అని సదరు అధికారి పీటీఐతో పేర్కొన్నారు. కాగా పంత్ గతేడాది శ్రీలంకపై భారత్ తరపున చివరగా ఆడాడు. అప్పటి నుంచి వన్డే జట్టుకు దూరంగా ఉన్నాడు. మళ్లీ ఇప్పుడు అతడు సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ సందర్భంగా పునరాగమనానికి



అతడు సిద్దమయ్యాడు. ఇక ఈ వన్డే సిరీస్‌కు గిల్‌తో పాటు వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా గాయాల కారణంగా దూరమయ్యారు. అదేవిధంగా బుమ్రా, సిరాజ్, అక్షర్ పటేల్‌కు సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. దీంతో జట్టులోకి రిషబ్ పంత్, రుతురాజ్ గైక్వాడ్, జైశ్వాల్ వచ్చారు. నవంబర్ 30 నుంచి మూడు వన్డేల సిరీస్ ఆరంభం కానుంది. భారత వన్డే జట్టు: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రోహిత్, జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, పంత్, సుందర్, జడేజా, కుల్దీప్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్, అర్షదీప్, ధ్రువ్ జురెల్.

# కోచ్ కాదు ‘ఇండియన్ గ్రెగ్ ఛాపెల్’.. గంభీర్‌ను తిట్టిపోస్తున్న నెటిజన్లు..!

లగ్రెగ్ ఛాపెల్.. ఈ పేరు వింటే చాలు భారత క్రికెట్ పాలిట విలన్ అని చెబుతారు చాలామంది. కెప్టెన్ సౌరవ్ గంగూలీతో విభేదాలు.. డ్రెస్సింగ్ రూమ్‌లో గొడవలకు కారణమైన ఛాపెల్ టీమిండియాను నాశనం పట్టించాడు. చూస్తుంటే గౌతం గంభీర్ పేరు కూడా అతడి సరసన చేరేలా ఉంది. స్వదేశంలో భారత జట్టు ఘోరంగా విఫలమవుతుండడమే అందుకు కారణం. కోచ్‌గా అతడి 18 నెలల కాలంలో స్వదేశంలో మన జట్టు ప్రదర్శన అంతకంతకూ దిగజారుతోంది. కోల్‌కతా టెస్టులో 30 పరుగులతో ఓడిన టీమిండియా.. గువాహటిలోనూ అదే ఫలితాన్ని చవిచూసేలా ఉంది. మూడోరోజు భారత ఆటగాళ్లు ఔటైన తీరు చూసిన ఫ్యాన్స్ కోచ్ గంభీర్‌ను ‘ఇండియన్ గ్రెగ్ ఛాపెల్’ అని విమర్శిస్తున్నారు. రాహుల్ ద్రవిడ్ తర్వాత కోచ్‌గా వచ్చిన గంభీర్ పట్టుబట్టి మరీ తన సొంత టీమ్ ఏర్పాటు చేసుకున్నాడు. వస్తూ వస్తూనే సీనియర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీలను పక్కన పెట్టేసిన అతడు పలు ప్రయోగాలకు తెరతీశాడు. అయినా సరే అతడి నేతృత్వంలో టీమిండియా పెద్దగా అద్భుతాలు చేయలేదు. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా వైట్‌వాష్‌తో అవమానం మూటగట్టుకున్న గంభీర్.. ఆపై ఆస్ట్రేలియా గడ్డపైనా తన ముద్ర వేయలేకపోయాడు. కంగారూల దెబ్బకు బోర్డర్ %-% గవాస్కర్ సిరీస్ చేజార్చుకుంది భారత్. అంతే.. కోచ్‌గా పనికిరాడంటూ గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే.. శుభ్‌మన్ గిల్ కొత్త నాయకుడిగా ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా గొప్పగా ఆడింది. ఓవల్ టెస్టులో సిరాజ్ సంచలన బౌలింగ్‌తో సిరీస్‌ను సమం చేయడంతో గంభీర్ ఊపిరిపీల్చుకున్నాడు. ఆ వెంటనే సొంతగడ్డపై వెస్టిండీస్‌ను



వణికించి రెండు టెస్టుల సిరీస్‌ను గిల్ సేన క్లీన్‌స్వీప్ చేసింది. ఈ సిరీస్ విజయంతో మళ్లీ స్వదేశంలో భారత ఆధిపత్యం మొదలైందని అనుకున్నారంతా. కానీ.. డబ్ల్యూటీసీ విజేత దక్షిణాఫ్రికా నిరూపిస్తోంది.

### ఏడే విజయాలు

కోల్‌కతా టెస్టులో భారత జట్టు అనూహ్యంగా 30 పరుగుల తేడాతో ఓడింది. తొలి రెండు రోజులు దక్షిణాఫ్రికాను హడలెత్తించిన భారత జట్టు మూడోరోజు మ్యాచ్‌ను అప్పగించేసింది. ఈ మ్యాచ్‌కు జట్టు ఎంపిక నుంచి బ్యాటింగ్ ఆర్డర్లో మార్పులతో విమర్శల పాలయ్యాడు గంభీర్. సాయి సుదర్శన్‌ను పక్కన పెట్టి వాషింగ్టన్ సుందర్‌ను మూడో స్థానంలో ఆడించడం తీవ్ర విమర్శలకు దారితీసింది.

## స్పోర్ట్స్

## నలభై ఏళ్లలో కుర్రాడిలా.. రొనాల్డో బైస్కిల్ కిక్ వైరల్..!



ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో ఇప్పటికీ కుర్రాడిని తలపిస్తున్నాడు. మైదానంలో దిగితే గోల్స్ పండగే అన్నట్టుగా ఆడుతున్నాడీ సాకర్ వెటరన్. నలభై ఏళ్ల వయసులో అతడు చిరుతలా గోల్స్ వర్షం కురిపిస్తున్నాడు. సౌదీ అరేబియా క్లబ్ అల్ నస్రీ తరఫున చెలరేగిపోతున్న రొనాల్డో తాజాగా కళ్లు చెదిరే బైస్కిల్ కిక్ కొట్టాడు. సహచరుడు ఫార్వర్డ్ చేసిన బంతిని గాల్లోకి లేచి కుడికాలితో అమాంతం ప్రత్యర్ధి గోల్‌పోస్ట్‌లోకి పంపాడు. ప్రస్తుతం అతడి సూపర్ గోల్ ఇంటర్నెట్‌లో వైరలవుతోంది. మూడేళ్ల క్రితం ఫిఫా వరల్డ్ కప్ తర్వాత అల్ నస్రీకి మారిన రొనాల్డో ఆ క్లబ్ గెలుపు గుర్రంగా అవతరించాడు. సౌదీ క్లబ్ విజయాల్లో కీలకం అవుతున్న ఈ ఫార్వర్డ్ ఆటగాడు.. నవంబర్ 23 ఆదివారం జరిగిన మ్యాచ్‌లో మరోసారి తన మ్యాజిక్ చూపించాడు. రియాద్ వేదికగా ‘అల్ అవ్వాల్’ జట్టు డిఫెన్స్‌ను ఛేదించిన రొనాల్డో.. బైస్కిల్ కిక్ కొట్టాడు. అనంతరం తనదైన స్టయిల్లో సెలబ్రేట్ చేసుకున్నాడీ స్టార్ ప్లేయర్. అతడలా గోల్ చేయడంతో స్టాండ్స్‌లోని అభిమానులు ఉర్రూతలూగిపోయారు. టీవీ ప్రజెంటర్ అయితే ఆ బైస్కిల్ గోల్‌కు ఫిదా అయిపోయాడు. ఈ రోజు రాత్రి ఇంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదు. నా సహచరుడు రొనాల్డో మరో అద్భుతమైన బైస్కిల్ కిక్ సాధించాడు. అతడికి ఇప్పుడు 40. ఈ వయసులో కుర్రాడిలా రొనాల్డో చేసిన గోల్ నమ్మశక్యం కాదు అని పియెర్స్ మోర్గాన్ అన్నాడు. రొనాల్డో చేసిన ఈ గోల్ వచ్చే ఏడాది ఫిఫా పుస్కాస్ అవార్డుకు నామినేట్ అయ్యే అవకాశముందని విశ్లేషకులు అంటున్నారు. ఈ బైస్కిల్ గోల్‌తో రొనాల్డో వెయ్యి క్లబ్‌కు చేరువయ్యాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 954 గోల్స్ ఉన్నాయి. ఇప్పటికే ఐదుసార్లు ‘బాలన్ డీ ఓర్’ అవార్డులు అందుకున్న ఈ దిగ్గజం.. వచ్చే ఏడాది ఫిఫా వరల్డ్ కప్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.